ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ జ్ఞానాన్ని , నైపుణ్యాలను, సృజనాత్మకతను దేశ నిర్మాణానికి ఉపయోగించాలని ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

2. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేం దుకు యువత, పేదలు, మహిళలు, రైతుల సాధికారత ఎంతో ముఖ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

3. తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (TIMS) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్లో ప్రారంభిస్తారు.

4. భారత్ - శ్రీలంక జట్ల మధ్య గా లే స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ లో భారత్ 460 పరుగుల వద్ద మూడో రోజు ఆటను ప్రారంభిస్తుంది.

**EVE. VP-TAMIL NADU**

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ జ్ఞానాన్ని , నైపుణ్యాలను, సృజనాత్మకతను దేశ నిర్మాణానికి ఉపయోగించాలని ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. నిన్న చెన్నై సమీపంలోని కట్టన్ కులత్తూర్ వద్దగల SRM ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 22వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, 2047 నాటికి 'వికసిత భారత్' సాధించే దిశగా.. యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని పేర్కొన్నారు.

బైట్ … సి. పి. రాధాకృష్ణన్, ఉప రాష్ట్రపతి

విద్యార్థులు మాదకద్రవ్యాలు, వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ , స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

**NSD**

**అమిత్ షా**

2047 నాటికి భారత్‌ను సంపూర్ణ అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని చేరుకోవడానికి యువత, పేదలు, మహిళలు, రైతుల సాధికారత ఎంతో కీలకమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ నాలుగు వర్గాల సంక్షేమం , ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. నిన్న రాజస్థాన్‌లోని అల్వార్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రంలోని 17 జిల్లాల్లో ఆరు వేల నాలుగు వందల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు అమిత్ షా శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు. 2014 నుండి 2026 వరకు మోదీ ప్రభుత్వం రైతుల కోసం అనేక ప్రధాన పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా, పంట ఉత్పత్తుల కనీస మద్దతు ధరను నిరంతరం పెంచుతూ వచ్చిందని గుర్తు చేశారు.

**(సౌండ్ బైట్ - అమిత్ షా)**

**NSD**

**రైల్వేల్లో తాగునీటి నాణ్యతపై సమీక్ష**

కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక నేపథ్యంలో… రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న రైల్వే నెట్‌వర్క్ వ్యాప్తంగా తాగునీటి నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. ప్రయాణికులకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను వైష్ణవ్ ఆదేశించారు. ఇందులో భాగంగా… రైల్వే నెట్‌వర్క్ లోని వాటర్ కూలర్లు సహా దాదాపు 20 వేల ప్రాంతాల్లో కొత్తగా 'ట్యాంక్-టు-ట్యాప్' నీటి శుద్ధి , పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే నీటి ట్యాంకులను మార్చడంతో పాటు సమగ్ర నీటి శుద్ధి కేంద్రాలను నెలకొల్పనున్నారు.

**NSD**

**కర్ణాటక :**

నైస్ ( NICE) టోల్ రోడ్డు ప్రాజెక్టును ప్రైవేట్ సంస్థ నుంచి ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలని కర్ణాటక ముఖ్యమంత్రి డి. కె. శివకుమార్ కు కేంద్ర మంత్రి హెచ్. డి. కుమారస్వామి లేఖ రాశారు. బెంగళూరు-మైసూరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కారిడార్ ప్రాజెక్ట్ నిర్వహణలో జరిగిన అక్రమాలకు సంబంధించి గతేడాది కర్ణాటక హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో కుమారస్వామి ఈ ప్రతిపాదన చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న టోల్ సేకరణను వెంటనే నిలిపివేయాలని దీనిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నైస్ రోడ్డు ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

**NSD**

**జార్ఖండ్ విద్యార్థుల నిరసన**

జార్ఖండ్ లో ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపిస్తున్న విద్యార్థులు నిరసనలు ఉధృతం చేశారు. రాంచీలో నిర్వహించిన ఆందోళనలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ , కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ , ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ల దిష్టిబొమ్మలను విద్యార్థులు ద హనం చేశారు. JPSC, JSSC నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, ఆ పరీక్షలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేదీన ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని ఆందోళనకారులు ప్రకటించారు. మరోవైపు, విద్యార్థులతో చర్చల ద్వారా సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలను వేగవంతం చేసింది. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు చర్చలకు రావాల్సిందిగా నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులను ప్రభుత్వం ఆహ్వానించింది.

**NSD**

**NTA - UGC NET RETEST**

యూజీసీ-నెట్ జూన్ 2026 పరీక్షలో దొర్లిన పొరపాట్లపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మూడు సబ్జెక్టులకు తిరిగి పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించింది. నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు పరీక్షలను పారదర్శకంగా జరిపేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇంగ్లీష్, కామర్స్, సోషియాలజీ పేపర్లకు గానూ సెప్టెంబర్ 9, 10 తేదీల్లో ఈ రీ-టెస్ట్ జరగనుంది. సెప్టెంబర్ 9న మొదటి షిఫ్ట్‌లో ఇంగ్లీష్, రెండో షిఫ్ట్‌లో కామర్స్ పరీక్షలు నిర్వహిస్తారు.

**NSD**

**AI HOSPITAL OPENS**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్, సనత్‌నగర్‌లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( TIMS) సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభిస్తారు. సామాన్యులకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించేందుకు 22.6 ఎకరాల్లో నిర్మించిన ఈ ఆసుపత్రి, ప్రభుత్వ రంగంలో ఒకే దశలో కట్టిన అతిపెద్ద సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి. ఇందులో 300 ఐసీయూ పడకలతో సహా మొత్తం 1,082 బెడ్లు, 31 మేజర్, 6 మైనర్ ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. రక్త నమూనాలు, నివేదికలను నిమిషాల వ్యవధిలోనే ల్యాబ్‌లకు సరఫరా చేసే ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి ప్రభుత్వ ఆసుపత్రి ఇది. అవయవదానం, కార్డియాక్, క్యాన్సర్, న్యూరో, నెఫ్రాలజీ, ట్రోమా కేర్ విభాగాలలో ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయి.

**NSD**

**AIR-INDIA**

ఈరోజు నుంచి విశాఖపట్నంకు వచ్చే, వెళ్లే అన్ని ఎయిర్ ఇండియా విమానాలు భోగాపురంలోని నూతన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నడవనున్నాయి. విమానాశ్రయ కోడ్ మాత్రం పాతది VTZ కొనసాగుతుంది. భోగాపురం - ఢిల్లీ మధ్య ఎయిర్ ఇండియా వారానికి 14 విమానాలను నడుపుతూ కనెక్టివిటీని అందిస్తుంది. సుమారు 77 వేల 342 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఈ కొత్త టెర్మినల్‌లో 22 చెక్-ఇన్ కౌంటర్లు, 18 సెల్ఫ్-

బ్యాగేజ్ డ్రాప్ యూనిట్లు, అత్యాధునిక స్క్రీనింగ్ వ్యవస్థలు, 7 ఏరోబ్రిడ్జ్‌లు అందుబాటులోకి వచ్చాయి.

NSD

**INDIA - BRICS MEETING:**

12వ బ్రిక్స్ వాతావరణ మంత్రుల సమావేశం భారత్ అధ్యక్షతన రేపు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. ఈ సమావేశానికి సంబంధించిన వాతావరణ మార్పు, స్థిరమైన అభివృద్ధి గురించి చర్చించడానికి వాతావరణ కార్యాచరణ సమితి, కాంటాక్ట్ గ్రూప్ రేపు సమావేశమవుతుంది. భారత అధ్యక్షతన జరిగే బ్రిక్స్ 2026 సమావేశం అనుకూలత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతల ఇతివృత్తంతో ఈ సమావేశం నిర్వహిస్తారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది.

NSD

**టెస్ట్ క్రికెట్**

భారత్ - శ్రీలంక జట్ల మధ్య గా లే అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ ఈరోజు మూడవ రోజు భారత్ తన తొలి ఇన్నింగ్స్ లో 460/9 ఓవర్‌నైట్ స్కోరుతో ఆటను ప్రారంభించనుంది. నిన్న రెండో రోజు ఆట ముగిసే సమయానికి ప్రసిధ్ కృష్ణ, కుల్‌దీప్ యాదవ్ క్రీజులో ఉన్నారు. భారత ఇన్నింగ్స్ లో దేవదత్ పడిక్కల్ 167 పరుగులతో తొలి టెస్ట్ సెంచరీ సాధించగా, కె.ఎల్. రాహుల్ 82, ధ్రువ్ జురెల్ 51 పరుగులు చేసి రాణించారు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 4 వికెట్లు తీసుకోగా , కేశర నువంత 3 వికెట్లు తీసుకున్నాడు . రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో రెండవది చివరి టెస్ట్ మ్యాచ్ ఆగస్టు 23న కొలంబోలో జరుగుతుంది

NSD

**IMD**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన బలమైన అల్పపీడనం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉండటంతో ఒడిశాకు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. రాష్ట్ర ఉత్తర ప్రాంతంలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో భారత వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు

జారీ చేసింది. బాలాసోర్, భద్రక్, మయూర్ భంజ్ , కేందుర్ఝర్ జిల్లాలకు 'రెడ్ అలర్ట్ ' ప్రకటించగా, పలు జిల్లాలకు 'ఆరెంజ్', 'ఎల్లో' హెచ్చరికలను జారీ చేసింది.

**NSD**

**LADAKH-CENSUS**

లడఖ్, జమ్మూ కాశ్మీర్‌లోని మంచు కురిసే ప్రాంతాలలో 'సెన్సస్ 2027' స్వీయ-గణన ఈరోజు ప్రారంభమై ఈనెల 31 వరకు కొనసాగు తుంది. సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరగనున్న ఇంటింటి జనాభా సేకరణకు ముందే పౌరులు తమ వివరాలను డిజిటల్‌గా నమోదు చేసుకునే వెసులుబాటును ఇది కల్పిస్తుందని జమ్మూ కాశ్మీర్ , లడఖ్ జనాభా గణన సంచాలకులు అమిత్ శర్మ తెలిపారు.

**NSD**

**NATIONAL ANUBHAV AWARDS 2026**

కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో 'జాతీయ అనుభవ్ అవార్డులు 2026' ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమంలో 'పెన్షన్ మిత్ర' హ్యాండ్‌బుక్, దేశవ్యాప్త 'డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్-5' మార్గదర్శకాలను కూడా మంత్రి విడుదల చేస్తారు.

**NSD**

**SWATI::RZ EP-I 16.08.2026**

**EVE. VP-TAMIL NADU**

Vice President C. P. Radhakrishnan has called upon graduating students to use their knowledge, skills and innovation for nation-building, guided by the principle of ‘Nation First'. Addressing the 22nd Convocation of S.R.M. Institute of Science and Technology at Kattankulathur near Chennai, the Vice President said India’s youth have a vital role to play in the country’s journey towards Viksit Bharat by 2047. Recalling India’s response to the COVID-19 pandemic, Mr. Radhakrishnan said India supplied vaccines to more than 100 countries, demonstrating its commitment to global welfare and humanity. He highlighted the country’s expansion in higher education since 2014 and noted the growing participation of women in higher education. He also emphasised the importance of emerging fields such as Artificial Intelligence, quantum

technologies, semiconductors, robotics and biotechnology.The Vice President said research achieves its highest purpose when it serves society. He emphasised that research is truly valuable when it produces meaningful results, creates a positive impact on society and translates into practical benefits for people. Mr Radhakrishnan urged the students to stay away from drugs and substance abuse and choose discipline, purpose and excellence. He called upon them to uphold constitutional values, respect diversity and contribute to the nation's progress, security and prosperity. He urged them to carry forward the Indian values of Gyaan, Kartavya, Karuna and Seva — knowledge, duty, compassion and service.

<><><><>**JOY/ CHENNAI/MAIL/1755**

**SWATI::RZ EP-I 16.08.2026**

**FUR REV EVE. AMIT SHAH-RAJASTHAN VISIT**

Union Home Minister Amit Shah has said that empowering the youth, poor, women and farmers is essential to achieving the goal of making India a fully developed nation by 2047. He said the Narendra Modi government is giving special attention to the welfare and development of these sections. Mr. Shah was addressing a programme in Alwar, Rajasthan, today after laying the foundation stones for and inaugurating development projects worth over six thousand four hundred crore rupees across 17 districts of the state. He said the government has launched several initiatives for the welfare of farmers. He noted that from 2014 to 2026, the Modi government had introduced major schemes for farmers and continuously increased the Minimum Support Price.

**S/B - AMIT SHAH**

Mr. Shah also highlighted the potential of the dairy sector to transform the rural economy. He said efforts would be made to ensure that high-yielding breeds of cows and buffaloes reach households across Rajasthan.

On the occasion, the Union Home Minister also transferred funds under the Kisan Samman Nidhi scheme directly into farmers' bank accounts.

<><><>**JITENDRA DWIVEDI/ JAIPUR/ MAIL/1932**

**SJ MP-I 17.08.2026**

**NTA - UGC NET RETEST**

The National Testing Agency NTA has announced re-test for three papers of the UGC-NET examination, English, Commerce and Sociology following complaints about several errors in these papers. NTA said, the English paper will be held on 9th September from 9 am to 12 noon in Shift 1, while the Commerce paper will be conducted the same day from 3 pm to 6 pm in Shift 2. The Sociology paper will be held on 10th September from 9 am to 12 noon in Shift 1. The NTA had conducted the UGC-NET June 2026 examination from 22nd to 30th June across 87 subjects for the award of Junior Research Fellowship, eligibility for assistant professor, and admission to PhD programmes. NTA had formed a committee to enquire into and look into these errors. The Committee recommended that, in the interest of holding a fair and error-free examination, these three papers should be re-conducted.

**<><>CB/ANUPAM/0439/HRS**

**LADAKH CENSUS**

Self-enumeration for Census 2027 will begin today in Ladakh and identified snowbound areas of Jammu and Kashmir, and continue till August 31. Director Census Operations for Jammu and Kashmir and Ladakh, Amit Sharma, said the exercise will allow residents to digitally provide their details ahead of the door-to-door Population Enumeration scheduled from September 1 to 30. He said the population enumeration would cover around 40 questions relating to demographic details, fertility, occupation and other aspects, with caste also being included this time. He added that residents in identified snowbound areas across 16 districts of Jammu and Kashmir and people across Ladakh have been urged to complete the self-enumeration within the stipulated period. Mr Sharma said the reference date for Ladakh has already been notified as October 1, 2026, at midnight, while for the rest of the country, including the plains and remaining areas of Jammu and Kashmir, it is expected to be March 1, 2027, subject to notification. He said special establishments in Ladakh, including the military, ITBP and Air Force, will also be covered during the second phase of the Census.

**JEETENDRA::RZ NP-I 16.08.2026**

**KARNATAKA-AAJ SAVERE (FOR 17.08. 2026 MORN)**

Union Minister H D Kumaraswamy has written to Karnataka Chief Minister D K Shivakumar to take over the NICE toll road project from the

private developer. The statement comes after Karnataka High Court last month made observations on the alleged irregularities in the Bengaluru-Mysuru Infrastructure Corridor project to be executed by the NICE company. He has urged upon the state government to immediately stop the unauthorised toll collection and take over the NICE road project through appropriate legislation. In his seven page letter, the Union Minister has pointed out that NICE has violated Framework Agreement and Project Technical Agreement. Quoting the court proceedings, Kumaraswamy said that the company has yet to pay compensation to the farmers whose land was acquired in 2003 and 2009. This he observed has caused severe hardship to the affected families, leaving many without land, livelihood or adequate means to support their families.

<><><><>

**SUDHINDRA/ BENGALURU/ MAIL/ 2146HRS**

**JEETENDRA:AK NP-I 16-08-2026**

**VAISHNAW- WATER INSPECTION**

Following the Comptroller and Auditor General of India (CAG) report on drinking water quality, Railway Minister Ashwini Vaishnaw today conducted a day-long review of drinking water quality across the railway network. He also directed officials to take immediate corrective measures to ensure safe and clean drinking water for passengers. As part of the measures, a new Tank-to-Tap water filtration and monitoring system will be installed at nearly 20 thousand locations, including water coolers and a comprehensive water filtration and monitoring system will be installed at approximately 20 thousand points across the railway network along with the replacement of water tanks. The Minister stressed the need for strict compliance with regular water quality testing at both source and outlet points. He also called for centralized monitoring, clear accountability, and regular cleaning and maintenance of water storage tanks. The Ministry said safe drinking water is a top priority and will be monitored directly at the Board level. It added that progress and water quality reports will be published periodically to ensure transparency. The Ministry said the initiative is part of a larger drive to address all CAG observations and improve the overall travel experience.

**<><>ARZOO/ANUPAM/2149HRS**

**SWATI::RZ EP-I 16.08.2026**

**EVE. JHARKHAND-PROTEST**

In Jharkhand, students protesting against irregularities in state's recruitment examinations today burnt effigies of Chief Minister Hemant Soren, Congress leader Rahul Gandhi and RJD leader Tejashwi Yadav in Ranchi. Students raised slogans against the state government and reiterated their demand for the cancellation of JPSC and JSSC examinations, alleging irregularities in the recruitment process.

The protesters have also announced plans to gherao the Chief Minister’s residence on 20th of this month.

Meanwhile, the state government made another attempt to resolve the issue through dialogue and invited the protesting students for talks tomorrow at 2 PM. <><><>

**MAHVISH RAHMAN/RANCHI/MAIL/2025**

**SJ::SUMIT MP-I 17.08.2026**

**AI HOSPITAL OPENS**

Chief Minister Revanth Reddy will inaugurate Dr. Marri Chenna Reddy TIMS, Telangana's new super-specialty hospital in Sanathnagar today. Built to bring corporate-level healthcare to common people, it is the largest super-specialty hospital built in a single phase in the government sector, spread over 22.6 acres.

The hospital has 1,082 beds, including 300 ICU beds, 31 major and 6 minor operation theatres, and advanced diagnostic labs. It is India's first government hospital to install an AI-based pneumatic tube system, which moves blood samples and medical reports between wards, labs, and pharmacy in just one to two minutes.

TIMS is designated a Centre of Excellence in six areas.. organ transplants, cardiac sciences, oncology, neurosciences, nephrology, and trauma care. It has advanced imaging equipment. The hospital achieved IGBC Gold rating for saving 75 percent water through sustainable design.

Ahead of the inauguration, Health Minister Damodar Rajanarsimha reviewed arrangements on Sunday with officials from Health, Police,

GHMC, Traffic, and Water Board departments, directing them to ensure smooth entry, parking, security, sanitation, and water and power supply for the event.

**SAPTHAGIRI,HYDERABAD,MAIL/0552**

**SJ MP-I 17.08.2026**

**NATIONAL ANUBHAV AWARDS 2026**

Minister of State for Personnel, Public Grievances and Pensions, Dr Jitendra Singh will confer the National Anubhav Awards, 2026 today in New Delhi. The Ministry of Personnel, Public Grievances and Pensions said, the event will also feature the release of the Handbook on Pension Mitra, and Guidelines for the Nation-wide Digital Life Certificate (DLC) Campaign-Five. It also said that a Bank Exhibition will also be organised as part of the programme, where 17 Pension Disbursing Banks will showcase their products and services designed for the retiring employees.

For the National Anubhav Awards Scheme, 2026, the 15 selected awardees have contributed to the Nation-building and have been part of various ambitious projects of Government like, Passport Seva Kendra, repealing of old rules and formulation of new rules, suiting the current scenario, Technological adaptation in the administration and accounting, Energy conservation etc. The 'Anubhav' platform provides a forum for retiring/retired employees of Central Government employees, 12 Public Sector Banks and Central Public Sector Enterprises to share their experiences of working in the Government.

<><><>**CB/NITIKA/ANUPAM/0446/ HRS**

**SJ MP-II 17.08.2026**

**NT. TEST CRICKET**

In Men's Cricket, India will resume their first innings at 460 for 9 on Day 3 of the first Test match of the series the Galle International Stadium in Sri Lanka today. Prasidha Krishna and Kuldeep Yadav were on the crease at the draw of stumps last  evening. Devdutt Padikkal hit his maiden Test century, scoring 167 runs. KL Rahul scored 82 runs and Dhruv Jurel contributed 51 runs. For Sri Lanka Prabath Jayasuriya clinched four wicket, while Keshara Nuwantha took three wicket. Earlier in the day, the first two sessions were washed out due to a wet outfield caused by heavy rain, leaving India on their overnight score of 288 for 2 at lunch. On the

previous day, India had won the toss and elected to bat first. The second and final Test of the series will begin on 23rd August in Colombo.

CB/NET/0443/HRS